Name : ____________________________ Contact No______________ Roll No: _______ Course:___

# పాఠ్యక్రమం

| వారం | విషయం | సమయం |
|---|---|---|
| ١ | చిత్తశుద్ధితో పనిచేయటం | ٤٥ నిమిషాలు |
| ٢ | మర్యాదపూర్వకమైన సంభాషణ & స్నేహపూర్వకంగా కలవటం | ٤٥ నిమిషాలు |
| ٣ | ధర్మప్రచారం మరియు దాని ప్రతిఫలం | ٤٥ నిమిషాలు |
| ٤ | భోజనం చేసేటప్పుడు పాటించవలసిన ఆచారవ్యవహారాలు | ٤٥ నిమిషాలు |
| ٥ | తుమ్మినప్పుడు పాటించవలసిన పద్ధతి | ٤٥ నిమిషాలు |
| ٦ | సత్యం పలకటాన్ని ప్రోత్సహించటం - అసత్యం పలకటాన్ని నిరోధించటం | ٤٥ నిమిషాలు |
| ٧ | అభివాదం & అన్నదానం యొక్క ఔన్నత్యం | ٤٥ నిమిషాలు |
| ٨ | **మాధ్యమిక పరీక్షలు** | ٤٥ నిమిషాలు |
| ٩ | కాలకృత్యాలు తీర్చుకునేటప్పుడు పాటించవలసిన ఆచార వ్యవహారాలు | ٤٥ నిమిషాలు |
| ١٠ | కోపతాపాల నుండి దూరంగా ఉండటం | ٤٥ నిమిషాలు |
| ١١ | నైతిక ప్రవర్తన (నీతిబద్ధమైన నడవడిక) | ٤٥ నిమిషాలు |
| ١٢ | క్షమాగుణం & సహనశీలత్వం | ٤٥ నిమిషాలు |
| ١٣ | స్నేహితుల ప్రభావం | ٤٥ నిమిషాలు |
| ١٤ | నాలుకతో & చేతితో ఇతరులకు కష్టం, నష్టం కలిగించకూడదు | ٤٥ నిమిషాలు |
| ١٥ | ముస్లింలు విధిగా ఒకరినొకరు ప్రేమించాలి | ٤٥ నిమిషాలు |

ఇస్లాం ధర్మం నేర్చుకోవటానికి చేసిన 4 నెలల ఈ ప్రయత్నంలో, నేను ఎంతవరకు సఫలీకృతమయ్యాను ..................... ?

| తేదీ | పరీక్ష / హోంవర్క్ - మొత్తం మార్కులు | పొందిన మార్కులు |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |

| | | |
|---|---|---|
| | | |

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం بِسْمِ اللهِ الرَّحْمنِ الرَّحِيمِ

అనంత కరుణామయుడూ, అపారకృపాశీలుడూ అయిన అల్లాహ్ పేరుతో

# హదీథ్ అంటే ఏమిటి?

**హదీథ్** అంటే చివరి ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్) యొక్క **ఆదేశాలు**, **ఆచరణలు**, వారు **అనుమతించిన లేదా నిరోధించిన పద్ధతులు** మరియు వారి వ్యక్తిగత **ప్రవర్తన** కు సంబంధించిన విషయాలు.

## 1. నిర్వచనం యొక్క వివరణ

**A)** **ఆదేశాలు** - **అంతిమ** ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) తన మాటల ద్వారా ప్రజలను ఆజ్ఞాపించినవి.

**B)** **ఆచరణలు** - అంతిమ ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) స్వయంగా అచరించి, ప్రజలకు చూపినవి.

**C)** **అనుమతించిన లేదా నిరోధించిన పనులు** - అంతిమ ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహుఅలైహి వసల్లం) **ఆమోదించిన** వారి సహచరుల ఆచరణలు.

**D)** **ప్రవర్తన** - అంతిమ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క భౌతికలక్షణాలు, గుణగణాలు మరియు వ్యక్తిగత స్వభావపు విషయాలు.

## 2. ఇస్లాం ధర్మసూత్రాలకు 2వ మూలం హదీథ్/సున్నహ్ లు.

ఇస్లాం ధర్మసూత్రాలకు మొదటి మూలం - దివ్యఖుర్ఆన్. మరియు రెండవ మూలం - హదీథ్ & సున్నహ్ లు. అంతే కాకుండా హదీథ్ శాస్త్రం దివ్యఖుర్ఆన్ కు క్రియాత్మక వ్యాఖ్యానం లాంటిది. అల్లాహ్ ఆదేశాలు దివ్యఖుర్ఆన్ లో కొన్ని చోట్ల సాధారణ ఆజ్ఞలుగా కనబడవచ్చు. ఉదాహరణకు ఖుర్ఆన్ లోని "**మరియు క్రమబద్ధంగా నమాజును స్థాపించండి**" అనే అల్లాహ్ యొక్క ఆజ్ఞను గమనించండి. ఇక్కడ నమాజును క్రమబద్ధంగా ఎలా పాటించాలి? అనే విషయము ఖుర్ఆన్ లో కనబడదు. అయితే చిట్టచివరి ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్) జీవనవిధానం ద్వారా అంటే హదీథ్/సున్నహ్ ల

## హదీథ్: 01

## చిత్తశుద్ధి తో పనిచేయటం - الإخلاص في العمل

١ – عن عمرَ بنَ الخَطّابِ ﷺ المِنْبَرِ قال: سَمعْتُ رَسولَ اللّهِ ﷺ يَقولُ «إنّما الأعْمَالُ بالنّيات، وإنّمَا لِكُلِّ امْرِىءِ ما نَوَى: فَمَنْ كانتْ هِجْرَتُه إلى دُنْيَا يُصِيبُها، أَوْ إلى امْرَأَةٍ يَنْكِحُها، فَهِجْرَتُه إلى ما هاجَرَ إلَيه» . رواه البخاري

## హదీథ్

ఉమర్ బిన్ ఖత్తాబ్ రదియల్లాహు అన్హు మెంబర్ (మస్జిద్ లోని ప్రసంగ వేదిక) పై ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన ఈ ప్రకటనను తాను విన్నానని ఉల్లేఖించారు.

**అనువాదం** - "నిశ్చయంగా ఏ పనికైనా దొరికే ప్రతిఫలం తమ మనోసంకల్పం పైనే ఆధారపడి ఉంటుంది. అలాగే నిశ్చయంగా ఏ ఆజ్ఞకైనా. (దొరికే ప్రతిఫలం వారి మనో సంకల్పం పైనే ఆధారపడి ఉంటుంది) మరియు ఎవరైతే ప్రపంచం కోసం వలస వెళతారో వారికి అదే (ఆ ప్రపంచమే) లభిస్తుంది. ఇంకా ఎవరైతే ఒక స్త్రీని పెళ్ళాడటానికి వలస వెళతారో, వారి వలస ఆ పెళ్ళి కొరకే పరిగణింపబడుతుంది." సహీ బుఖారి హదీథ్ గ్రంథం.

**వివరణ**: మక్కానగరపు ఖురైషీ అవిశ్వాసులు ఇస్లాం స్వీకరించిన వారిని అనేక రకాల అత్యాచారాలకు గురి చేసారు. ఆ బాధల నుండి తప్పించుకోవటానికి అల్లాహ్ ఆజ్ఞలను అనుసరించి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం ముస్లింలను ముందుగా హబ్షా(యుథోపియా)కు తర్వాత మదీనాకు వలస పోవటానికి అనుమతించారు. అప్పుడు అనేక మంది ముస్లింలు మదీనాకు వలస పోయారు. ఇస్లాం కోసం వారు చేసిన ఈ త్యాగానికి ప్రతిఫలంగా అనేక పుణ్యాలు లభించనున్నట్లు ప్రకటింపబడినది. ఆ సమయంలో ఒకతను తనను వివాహమాడాలంటే మదీనాకు వలస చెయ్యమని షరతు విధించిన ఉమ్మె ఖైస్ అనే మహిళను పెళ్ళాడటానికి మదీనా పట్టణానికి వలస చేసినాడు. అతడికి కూడా పుణ్యాలు లభిస్తాయా లేదా అనే సందేహానికి జవాబుగా పై హదీథ్ ను ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం ప్రకటించారు. ఈ హదీథ్ ఒక సాధారణ నియమాన్ని బోధిస్తున్నది.అదేమిటంటే ఎవరైనా సరే అతడు పొందే ప్రతిఫలం పూర్తిగా అతడి అసలైన సంకల్పం పైనే ఆధారపడి ఉంటుంది తప్ప ఏ మాత్రం అతడు చేసే పనులపై కాదు. అవి పైకి చాలా మంచి పనులుగా కనబడినా సదుద్దేశ్యంతో కూడినవి కాకపోవచ్చు (లోపల దురుద్దేశ్యంతో కూడినవై ఉండవచ్చును).

**ఉల్లేఖకుని పరిచయం**: ఉమర్ బిన్ ఖత్తాబ్ రదియల్లాహు అన్ హు ప్రఖ్యాతి చెందిన సహాబాలలో ఒకరు. రెండవ ఖలీఫా గా ఇస్లాం రాజ్యానికి సేవలందించారు. వీరి పరిపాలనా కాలంలోనే అప్పటి అత్యంత బలవంతమైన పర్షియన్ మరియు రోమన్ సామ్రాజ్యాలను ముస్లింలు జయించారు.

## ఈ హదీథ్ ద్వారా మానవజాతికి కలిగే ప్రయోజనాలు (లాభాలు):

1. ఇస్లాం లో సంకల్పమే ఏ పనికైనా పునాది వంటిది.
2. కేవలం అల్లాహ్ ను అంగీకరింపజేయాలనే చిత్తశుద్ధి గల సంకల్పంతో ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం చూపిన పద్ధతి ప్రకారం ఏ పనైనా చేసినట్లైతే దానిని అల్లాహ్ తప్పక స్వీకరిస్తాడు.
3. సరైన సంకల్పంతో నిత్యజీవితంలో చేసే ప్రాపంచిక పనులన్నింటికీ ప్రస్తుత జీవితంలోనూ, చనిపోగానే మొదలయ్యే పరలోక జీవితంలోను ప్రతి ముస్లిం మంచి ప్రతిఫలం పొందుతాడు. ఆ పనులలోని చిత్తశుద్ధి వలన అవన్నీ అల్లాహ్ కు సమర్పించిన ఆరాధనలుగా లెక్కించబడును. బోధించే టీచరు, చదువుకునే విద్యార్థి, లావాదేవీలు చేసే వ్యాపారస్తుడు - వీరందరూ చిత్తశుద్ధితో కేవలం అల్లాహ్ కోసమే గనుక తమ తమ పనులు చేస్తున్నట్లైతే, నిజంగా వారు అల్లాహ్ ను ఆరాధిస్తున్నట్లే.
4. ఎవరైనా ముస్లిం మంచి పని చేయాలని సంకల్పం చేసుకుని, ఏదైనా కారణాల వలన పూర్తి చేయలేక పోయినా సంకల్పంలోని చిత్తశుద్ధి ఆధారంగా అతడికి ప్రతిఫలం లభిస్తుంది.
5. అల్లాహ్ ను అంగీకరింపజేయాలనే నిజమైన సంకల్పం ఈ జీవితంలోను, రాబోయే జీవితంలోను జయప్రదమైన మంచి ఫలితాన్నిస్తుంది.
6. ఇస్లామీయ జీవనవిధానంలోని భాగమైన వుదూ చేయడం (ప్రత్యేక పద్ధతిలో ముఖం, కాళ్ళు చేతులు కడుక్కోవటం),గుసుల్ చేయటం (ప్రత్యేక వద్ధతిలో స్నానం చేయడం),తయమ్ముమ్ చేయడం (నీరు దొరకని పరిస్థితిలో లేక అనారోగ్య సమయంలో పరిశుభ్రపరచుకోవడం), నమాజు చేయడం, జకాతు దానం ఇవ్వడం, హజ్ యాత్ర చేయడం, రమదాన్ నెలలోని చివరి పది రోజులు మస్జిద్ ఎతేకాఫ్ అంటే ఏకాంతవాసం చేయడం వంటి అన్ని రకాల ఆరాధనలు సరైన సంకల్పం లేకుండా ఆచరించినట్లైతే వాటిని అల్లాహ్ స్వీకరించడు మరియు ఎటువంటి ప్రతిఫలం లభించదు.
7. ఎంత మంచి పనైనా సరే చెడు సంకల్పంతో చేసినట్లైతే అది స్వీకరింప బడదు. చేసే ప్రతి పని కేవలం అల్లాహ్ కోసం మాత్రమే చెయ్యాలి - అది జీవిత దినచర్యైనా లేక ఆరాధనకు సంబంధించినదైనా. ఇటువంటి గొప్ప సంకల్పం వలన కలిగే అత్యంత ముఖ్యమైన లాభం అల్లాహ్ కోసమే చేస్తున్నానని నిశ్చయించుకున్నప్పుడు చెడు పనుల నుండి దూరమవటానికి అవకాశమున్నది. ఇంకా మంచి పనులు చేయటంలో నిర్లక్ష్యం తగ్గుతుంది.

## ప్రశ్నలు

1. నిత్యజీవితం లోని మామూలు పనులు కూడా కేవలం అల్లాహ్ కోసమే చేస్తున్నామనే సంకల్పం వలన కలిగే లాభాలు తెలుపండి.
2. ఈ హదీథ్ ను మీ జీవితంలో ఎలా ఆచరణలో పెట్టాలనుకుంటున్నారు?
3. ఉమర్ బిన్ ఖత్తాబ్ రదియల్లాహు అన్హు గురించి క్లుప్తంగా వ్రాయండి.

6. మంచి పనులు చేయమని పిలుపు నిచ్చినవారూ మరియు చేసినవారూ _______ అంతే మోతాదులో పుణ్యం పొందుతారు. అమలు చేసినవారి పుణ్యంలోనుండి ఎటువంటి తగ్గింపూ ఉండదు.

7. ఇస్లాం ధర్మం చెడుపనులు, పాపపు కార్యాలు చేయటాన్ని ________ పరుస్తుంది.

8. ఎవరైతే సమాజంలో చెడు పనులు వ్యాపింపజేస్తారో వారికి కూడా ఆ పాపపు పనులు చేసినవారికి లభించేటంతటి పాపం లభిస్తుంది. ________ (తప్పు / ఒప్పు)

9. పాపపు పనులు చేయమని పిలుపు నిచ్చినవారూ మరియు చేసినవారూ ________ అంతే మోతాదులో పాపం పొందుతారు.

10. మంచి పనులు, పుణ్యకార్యాల వైపు పిలవటాన్ని ________. దీనిలో అల్లాహ్ తరుపునుండి ఎక్కువ పుణ్యం లభిస్తుంది.

11. మంచి పనులు (పుణ్యకార్యాలు) ________ చేయవలెను. అవి ఎంత చిన్నవైనాసరే. ఎంతమంది వాటిని అమలు చేస్తారో అంతమంది యొక్క పుణ్యం మీకు లభిస్తుంది.

## హదీథ్ :04

## ఇస్లాం ధర్మంలో అన్నపానీయములు సేవించే విధానం - من آداب الأكل والشرب

**- عن عُمَرَ بْنِ أَبِي سَلَمَةَ. قَالَ: كُنْتُ فِي حَجْرِ رَسُولِ اللّهِ صلى الله عليه وسلم. وَكَانَتْ يَدِي تَطِيشُ فِي الصّحْفَةِ. فَقَالَ لِي: «يَا غُلاَمُ سَمّ اللّهَ. وَكُلْ بِيَمِينِكَ. وَكُلْ مِمّا يَلِيكَ» . رواه مسلم.**

అన్ ఉమర్ బిన్ అబి సలమ ఖాల, కున్తు ఫీ హిజ్రి రసులిల్లాహి సల్లల్లాహు అలైహి వసల్లం వ కానత్ యదీ తతీషు ఫిస్సహ్ఫతి. ఫఖాలలీ, "యా గులాము సమ్మిల్లాహ వకుల్ బి యమీనిక్, వకుల్ మిమ్మా యలీక్" రవాహు ముస్లిం

**అనువాదం:-** ఉమర్ బిన్ అబి సలమ రదియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు - నేను ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పెంపకంలో వారి ఇంటిలోనే నివాసముంటున్నప్పుడు, నా చేయి పళ్ళెంలో నలుమూలలా కదిలేది. అప్పుడు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నాకు ఇలా బోధించారు." ఓ సేవకుడా! తినే ముందు అల్లాహ్ పేరును స్మరించు మరియు నీ యొక్క కుడిచేతితో భుజించు మరియు (పళ్ళెంలో) నీ వైపు నుండి తిను.

**హదీథ్ ఉల్లేఖించినవారి పరిచయం:-** ఉమర్ బిన్ అబి సలమ రదియల్లాహు అన్హు తన బాల్యంలో ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటిలోనే పెరిగారు. 2వ హిజ్రీ సంవత్సరంలో ఆయన జన్మించారు. అలీ బిన్ అబి తాలిబ్ రదియల్లాహు అన్హు ఖలీఫా గా ఉన్నప్పుడు, ఆయనను బహ్రైన్ యొక్క గవర్నర్ గా నియమించారు. మదీనా పట్టణంలో ఆయన 83వ హిజ్రీ సంవత్సరంలో మరణించారు.

**వివరణ:-** భోజనం ప్రారంభించే ముందు బిస్మిల్లాహ్ (అల్లాహ్ పేరుతో) అని పలకటం మరియు కుడిచేతితో భుజించటం గురించిన ఇస్లాం ధర్మపు ఆదేశాలను ఈ హదీథ్ నిరూపిస్తున్నది. అలాగే ఎడమచేతితో అన్నపానీయాలు సేవించటం నిషేధించబడినది అనే విషయాన్ని కూడా ఋజువు చేస్తున్నది. ఎందుకంటే అలా

తినటం ధర్మ పద్ధతి నుండి దారి తప్పిన వారి జీవనవిధానం. అలాంటి చెడు అలవాట్ల నుండి దూరంగా ఉండమని తెలియజేయబడినది. పైగా అది షైతాన్ యొక్క పద్ధతి మరియు అలవాటు. ఇంకో హదీథ్ లో ఎవరికైనా, ఏదైనా ఇవ్వాలన్నా, వారి నుండి తీసుకోవాలన్నా కుడిచేతిని మాత్రమే ఉపయోగించమని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధించినట్లు తెలుపబడినది. అలాగే పళ్ళెంలో తన ముందున్న భాగం నుండి మాత్రమే భుజించమని కూడా ఆదేశించబడినది.

**ఈ హదీథ్ అమలు చేయడం వలన కలిగే లాభాలు:**

1. ఏదైనా తినటం ప్రారంభించే ముందు **బిస్మిల్లాహ్** (అల్లాహ్ పేరుతో) అని పలకమని ఇస్లాం ధర్మం ఆదేశిస్తున్నది.
2. ఒకవేళ భోజనం ప్రారంభించే టప్పుడు **బిస్మిల్లాహ్** అని పలకటం మరచిపోయినట్లయితే, భోజన సమయంలో జ్ఞాపకం రాగానే **బిస్మిల్లాహి వ అవ్వలుహు, వ ఆఖిరుహు** (అల్లాహ్ పేరుతో - మరియు ఆరంభంలో ఉన్నవాడు మరియు చిట్టచివరగా ఉండేవాడు అని పలకవలెను.
3. భోజనం కుడి చేత్తో మరియు నీరు త్రాగటం కుడిచేత్తో మాత్రమే చేయవలెను.
4. భోజనం ముగించిన తర్వాత మరియు నీరు త్రాగిన తర్వాత **అల్ హమ్దులిల్లాహ్** అని పలకవలెను.
5. భోజనం చేసేటప్పుడు పళ్ళెంలో తన వైపు ఉన్నదానిలో నుండి తినవలెను.

## <u>హదీథ్ : 05</u>

## ఇస్లాం ధర్మంలో తుమ్మినప్పుడు ఆచరించవలసిన పద్ధతి - من آداب العطاس

**عن أبي هريرةَ رضيَ الله عنه عن النبيّ صلى الله عليه وسلم قال: إذا عطسَ أحدُكم فليقل الحمد لله، وليقلْ له أخوه أو صاحبه - يَرحمكَ الله، فإذا قال له يَرحمكَ الله، فليقل: يَهديكُم الله ويُصلحُ بالكم) رواه البخاري .**

అన్ అబీ హురైరత రదియల్లాహు అన్హు, అనిన్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం ఖాల – ఇదా అతస అహదుకుమ్ ఫల్ యఖుల్ **అల్ హందులిల్లాహ్**, వల్ యఖూలల్లాహు అఖూహు అవ్ సాహిబహు **యర్ హమకల్లాహ్**, ఫఇదా ఖాల లహు **యర్ హమకల్లాహ**, ఫల్ యఖుల్ **యహ్ దీ కుముల్లాహ్ వ యుశ్ లిహు బాలకుమ్** బుఖారి.

**అనువాదం:** మీలో ఎవరైనా ఒకవేళ తుమ్మినప్పుడు, **అల్ హందులిల్లాహ్** అని పలకవలెను. మరియు అతని దగ్గరున్న సోదరుడు గాని లేదా మిత్రుడు గాని జవాబుగా అతడి కోసం **యర్ హమకల్లాహ్** అని పలకవలెను. అలా **యర్ హమకల్లాహ్** అని పలికినప్పుడు, తుమ్మినతడు బదులుగా వారికోసం **యహ్ దీ కుముల్లాహ్ వ యుశ్ లిహు బాలకుమ్** అని పలకవలెను.

**అనువాదం:-** ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలకృత్యాలు తీర్చుకోవటానికి వెళ్ళినప్పుడు, ఇలా ప్రార్థించేవారు, **"ఓ అల్లాహ్ నేను మగ దుష్ట శక్తులు మరియు ఆడ దుష్టశక్తుల నుండి నీ శరణు వేడుకుంటున్నాను.** "

ఇదే విషయం పై ఆయెషా రదియల్లాహు అన్హా ఉల్లేఖించిన ఇంకో హదీథ్ లో ఇలా తెలుపబడినది - కాలకృత్యాలు తీర్చుకుని బయటకి వచ్చినప్పుడు, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం "**గుఫ్రానక అంటే** మేము నీ యొక్క మన్నింపును కోరుతున్నాము" అని పలికేవారు.

**హదీథ్ ను ఉల్లేఖించినవారి పరిచయం:-** ఈ హదీథ్ ను ఉల్లేఖించిన వారి పేరు అనస్ ఇబ్నె మాలిక్ రదియల్లాహి అన్హు. వీరు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లమ్) సేవలో తన జీవితాన్ని గడిపారు. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లమ్) యొక్క హదీథ్ లు ఎక్కువగా ఉల్లేఖించిన వారిలో వీరి పేరు కూడా ఉంది.

**వివరణ:** బహిర్భూమి కోసం (టాయిలెట్ -హమామ్) వెళ్ళే ముందు పైన తెలిపిన ప్రార్థన చేయవలెను. ఇంకా ప్రయాణంలో, ఎడారి ప్రాంతాలలో, పొలాల్లో, మైదానాలలో లేక పల్లెటూర్లలో అంటే ఆధునిక యుగపు టాయిలెట్ లు లేనిచోట బహిర్భూమికి వెళ్ళేటప్పుడు కూడా పైన తెలిపిన ప్రార్థన చేయవలెను. దీనికి కారణం మానవుడికి కీడు చేసే దుష్టశక్తులు అన్నిచోట్లా ఉంటాయి. అనస్ రదియల్లాహు అన్హు హదీథ్ ద్వారా మనకు తెలిసేదేమిటంటే ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం బిగ్గరగా పై ప్రార్థన (దుఆ) చేసేవారు కాబట్టి మనం కూడా పైకి వినబడే విధంగా ప్రార్థన చేయవలెను. ఈ ప్రార్థన ద్వారా మానవుడికి కీడు చేయగలిగే మరియు మానవులకు కనబడని మగ, ఆడ జిన్నాతుల వంటి దుష్టశక్తుల నుండి మనం అల్లాహ్ యొక్క శరణు కోరుకుంటున్నాము. మరియు కాలకృత్యాలు తీర్చుకున్న తర్వాత అల్లాహ్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటూ, ఆ సమయంలో ఏమైనా పొరపాట్లు, తప్పులు జరిగినట్లయితే, వాటిని మన్నింపమని అల్లాహ్ ను వేడుకుంటున్నాము.

## హదీథ్ : 09

## కోపతాపాల గురించి హెచ్చరిక - التحذير من الغضب

عن أبي هريرةَ رضيَ الله عنه أنّ رجلاً قال للنبيّ صلى الله عليه وسلم أوصِنِي. قال: ((لا تَغضب )) . فردّدَ مراراً، قال: ((لا تَغضب)) **. رواه البخاري**

అన్ అబి హురైరత రదియల్లాహు అన్హు అన్న రజులన్ ఖాలలిన్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం అవ్ శిని, ఖాల - లా తగ్దబ్, ఫరద్దద మిరారన్, ఖాల - లా తగ్దబ్ రవాహుల్ బుఖారీ.

